తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కడప

: fb.com/vaartha Digital

Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-5-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 90 పేజీలు: 10+4 వెల: 6.50


# సగర్వంగా నిల'బడి'

టెన్త్ రిజల్ట్స్‌లో బెస్ట్

LEAP

పెర్ఫార్మెన్స్‌లో ఫస్ట్

## షైనింగ్ స్టార్స్‌కు అభినందనలు... టీచర్లు, సిబ్బందికి ధన్యవాదాలు...

అమ్మలా శిక్షణ.. నాన్నలా రక్షణ.. స్నేహపూర్వక బోధన..

**ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించండి..**

**వారి బంగారు భవితకు బాటలు వేయండి..**



596/600
దుల్ల చిన్నారి
జెడ్పీ హైస్కూల్, సంపర


596/600
సిరిగినీడి రిషిత లక్ష్మీ నిహారిక
జెడ్పీ హైస్కూల్, సమంతకుర్రు


596/600
బవిరెడ్డి దివ్య తేజశ్రీ
జెడ్పీ హైస్కూల్ (గర్ల్స్), కొల్లూరు



596/600
తనకంటి సాయిశ్రీ
ఎంజేపీఏపీ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (గర్ల్స్) నెరవాడ



595/600
ఎస్ దిషిత సాయి
జెడ్పీ హైస్కూల్
వరదయ్యపాలెం


595/600
నంద్యాల కార్తీక
జెడ్పీ హైస్కూల్
పి లక్ష్మీవాడ


595/600
పత్రి హర్షిణి
జెడ్పీ గర్ల్స్ హైస్కూల్, తుని


595/600
ఆర్.డి వైష్ణవి
జెడ్పీ హైస్కూల్ (గర్ల్స్)
హెచ్.ఎస్. కోటపల్లి (పీలేరు)


595/600
కోల లక్ష్మీ వెంకటేశ్వర్
జెడ్పీ హైస్కూల్,
నాగులగుట్టపల్లి (సురభి)


595/600
గాలిదేవర హర్షిణి సత్యదుర్గ
జెడ్పీ హైస్కూల్, పి లక్ష్మీవాడ




595/600
కొర్రకూటి యశ్విత
బీఎస్ఆర్ఎన్ జెడ్పీ హైస్కూల్
నాగుల వెల్లటూరు


595/600
వేగిరాజు కావ్య హాసిని
మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్
శ్రీనగర్, కాకినాడ


595/600
మహమ్మద్ ఏ ఫర్హీన్
ఎస్టీబీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్
బీఎన్ స్ట్రీట్, విజయవాడ



జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**పాఠశాల విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్**

# విశాఖలో బిసి డెడికేటెడ్ కమిషన్ పర్యటన

**బిసి సంఘాల ప్రతినిధుల నుంచి వినతులు స్వీకరించిన ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా**

**కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్‌తో కలిసి సమావేశం, అభిప్రాయాల సేకరణ**

**విశాఖపట్టణం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లపై అధ్యయనం కోసం, సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య డెడికేటెడ్ కమిషన్ తొలిసారిగా విశాఖపట్టణం జిల్లాలో పర్యటించింది. ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వం లోని అధికారులు గురువారం జిల్లాకు విచ్చేసి జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, అధికారులు, స్థానిక బిసి సంఘాల నేతలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారి నుంచి పలు అంశాలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజల నుంచి సంఘాల ప్రతినిధుల నుంచి ఛైర్మన్ వినతులు స్వీకరించారు. వారు చెప్పిన సూచనలను వినడంతో పాటు నమోదు చేసుకున్నారు. పలు అంశాలను నివేదించిన బిసి సంఘాల ప్రతినిధులుబట్రాజు కులానికి చెందిన వారికి కూడా రాజకీయపరమైన అవకాశాలు కల్పించాలని ఆ సంఘ ప్రతినిధి ఎన్. రాజీవ్ కుమార్ కోరారు. సామెతల ద్వారా తమని హేళన చేస్తున్నారని, దానికి నివారణ చర్యలు తీసుకోవటంతో పాటు తమని ఎస్సీ జాబితాలో చేర్చాలని నాయీ బ్రాహ్మణ ప్రతినిధి కోట నరేశ్ విజ్ఞప్తి చేశారు. రాబోవు రోజుల్లో విశాఖపట్టణం కార్పొరేషన్ ఎన్నికల్లో కనీసం ఐదు వార్డుల్లో ప్రాతినిధ్యం కల్పించేలా అవకాశం కల్పించాలని కళింగ కార్పొరేషన్ ప్రతినిధి విన్నవించారు. అలాగే బిసిడిలో ఉన్న తమను బిసిఎ జాబితాలో చేర్చాలని, రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని నాగవంశం కార్పొరేషన్ ఛైర్మన్ వై. రామారావుతో పాటు, అదే కులానికి చెందిన కె. రామానాయుడు, గాడు చిన్నికుమారి లక్ష్మీ కోరారు. దేవాలయాల్లో వాయిద్యం వాయించే విధంగా అవకాశం కల్పించాలని, మంగలి అని కాకుండా నాయీ బ్రాహ్మణిగా అందరూ పిలవాలని ఆ సంఘ ప్రతినిధి ముసిడిపల్లి రమణ విజ్ఞప్తి చేశారు. తమను బిసిబి నుంచి బిసిఎ జాబితాకు మార్చాలని విశ్వబ్రాహ్మణ సంఘ ప్రతినిధి బోడి నరసింహాచారి, రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కళింగ వైశ్య సంఘ ప్రతినిధి కోరాడ రాజారావు కమిషన్ కు విన్నవించారు. వీరితో పాటు ఇతర ప్రతినిధులు వారి అభిప్రాయాలను వెల్లడించారు.



**పంచాయతీరాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డేటా మ్యాపింగ్ పక్కాగా ఉండాలి:** పంచాయతీరాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలో బిసి కులాలకు సంబంధించి సేకరించే డేటా మ్యాపింగ్ పక్కాగా జరగాలని, తారతమ్యాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బిసి డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ఆదేశించారు. వినతులు స్వీకరణ అనంతరం అధికారులతో మాట్లాడిన ఆయన పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. సెన్సస్ ప్రక్రియలో కూడా బిసి కులాలకు సంబంధించిన సమాచారాన్ని పరిశీలించుకోవాలని సూచించారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుల ద్వారా జరిగే సర్వే ప్రక్రియలను పూర్తిగా పరిశీలిస్తూ సంబంధిత సమాచారాన్ని పంచాయతీ రాజ్, మున్సిపల్ కార్పొరేషన్ విభాగాలు సరిచూసుకోవాలని చెప్పారు. గత ఎన్నికల్లో బిసి కులం నుంచి ప్రాతినిధ్యం వహించిన ప్రతినిధుల వివరాలను సేకరించాలని సూచించారు. బిసి వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అడిషనల్ డైరెక్టర్ చంద్రశేఖర్, విశాఖపట్టణం, అనకాపల్లి బిసి వెల్ఫేర్ అధికారులు రాజేశ్వరి, శ్రీదేవి, సిపిఓ శ్రీనివాసరావు, డిపిఓ శ్రీనివాసరావు, ఉమ్మడి విశాఖపట్టణం జిల్లాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## ఎపిలో టైటాన్ గ్రూప్ పెట్టుబడులు!

**● మంత్రి బిసి జనార్దన్ రెడ్డితో ఛైర్మన్ సమావేశం**

**సచివాలయం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** ఏపిలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు టైటాన్ గ్రూప్ సంస్థ నిర్వాహకులు గురువారం తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో మంత్రిని కలిసి పలు విషయాలపై చర్చించారు. కర్నూలు ఎయిర్‌పోర్టులో ఎమ్మార్వో మరియు సిమ్యూలేషన్ సెంటర్ల ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. నంద్యాల జిల్లాలో డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ స్థాపనకు ఉత్సుకత వ్యక్తం చేసిన సంస్థ ప్రతినిధులు. తమ సంస్థకు ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్, మైనింగ్, ట్రేడింగ్ వంటి బహుళ రంగాల్లో ఉన్న అనుభవాన్ని వివరించిన సంస్థ ప్రతినిధులు. ఉత్పత్తి శ్రేణితోపాటు శిక్షణ, పరీక్ష, ధ్రువీకరణ, ఉన్నతీకరణ, ఆధునీకరణ, నిర్వహణ సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో అనుభవం టైటాన్ గ్రూప్ సొంతం. ప్రస్తుతం ఏపిలోపెట్టుబడుల అనుకూల వాతావరణం నెలకొందని టైటాన్ సంస్థ ప్రతినిధులకు వివరించిన మంత్రి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పూర్తిస్థాయిలో ముందుకు వచ్చే సంస్థలకు ప్రభుత్వం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి వెల్లడించారు. సిఎం చంద్రబాబు నాయకత్వంలో నేడు ఆంధ్రప్రదేశ్ దేశానికే పెట్టుబడుల హాబ్‌గా నిలుస్తుందంటూ మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. సుస్థిరమైన, నమ్మకమైన బలమైన కూటమి పాలనపై విశ్వాసంతోనే రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయన్న మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో టైటాన్ గ్రూప్ సంస్థ ఛైర్మన్ కె.గిరికుమార్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ మంత్రి పార్థసారథి రాజశ్యామల యాగం

**గన్నవరం(కృష్ణా), ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో విలసిల్లాలని కాంక్షిస్తూ రాష్ట్ర సమాచారశాఖామంత్రి కె.పి.సారధి రాజశ్యామల యాగం నిర్వహించారు. సారధి స్వగ్రామమైన పామర్రు నియోజకవర్గంలోని కారకంపాడు గ్రామంలో గురువారం యాగం నిర్వహించారు. ఈసందర్భంగా హోమ పూజలు చేసిన ఋత్విక్కులు యాగశాలలో సారధి దంపతులతో వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా పూజలు చేయించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేసారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌ల ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలని కాంక్షించారు. రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందటంతోపాటు, అమరావతి నిర్మాణంలో ఏవిధమైన అడ్డంకులు ఏర్పడకుండా దైవబలం తోడుండాలన్న కోరికతో ఈయాగం నిర్వహించినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## టెన్త్ ఫలితాల్లో శ్రీ చైతన్య స్కూల్ ఆల్ టైమ్ రికార్డ్





**హైదరాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి:** గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన్ ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో శ్రీ చైతన్య స్కూల్ స్టేట్ టాప్ మార్క్ 599 మార్కులతో అల్ టైమ్ రికార్డ్ సృష్టించింది అని శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 599 మార్కులు ఒకే ఒక్క విద్యార్థికి వచ్చాయి అని ప్రకటించగా ఆ ఒక్క విద్యార్ధి శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి కావడం మాకెంతో గర్వంగా ఉంది అని ఆమె తెలిపారు. అలాగే క్రింది విభాగాలో అత్యుత్తమ మార్కులు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థుల సంఖ్యను కూడా ఆమె ప్రకటించారు. 598 ఆ పైన మార్కులు సాధించిన విద్యార్థులు 18 మంది. 597 ఆ పైన మార్కులు సాధించిన విద్యార్థులు 64 మంది, 596 ఆ పైన మార్కులు సాధించిన విద్యార్థులు 139 మంది, 595 ఆ పైన మార్కులు సాధించిన విద్యార్థులు 258 మంది, 590 ఆ పైన మార్కులు సాధించిన విద్యార్థులు 1,245 మంది, 580 ఆ పైన మార్కులు సాధించిన్ విద్యార్థులు 4,352 మంది అని పేర్కొన్నారు. గరిష్టంగా 600 మార్కుల్లో, శ్రీ చైతన్య స్కూల్ సుమారు సగటు మార్కులు 521 సాధించిందని, మొత్తం ఉత్తీర్ణత శాతం సుమారు 99శాతంగా నమోదైందని ఆమె తెలిపారు. శ్రీ చైతన్య స్కూల్‌కు చెందిన సుమారు 100 బ్రాంచులు, 100శాతం ఉత్తీర్ణతను సాధించామని పేర్కొన్నారు. అలాగే సబ్జెకుల వారీగా 100/100 మార్కులు సాధించిన వారి సంఖ్య ఫస్ లాంగ్వేజ్ 5997, సెకండ్ లాంగేవజ్ - 608, ఇంగ్లిష్-14, మాథ్స్ - 4470, సైన్స్ - 1247, సోషల్ 2367, వివిధ సబ్జెకులలో 14,703 మంది 100/100 మార్కులు సాధించడం జరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న 28 జిలాలో 21 జిలాలో (75శాతం) శ్రీ చైతన్య స్కూల్ మాత్రమే టాప్ మార్క్ సాధించింది. అదేవిధంగా 64శాతం మండలాలో, 77శాతం టౌన్,/సిటీ లలో శ్రీ చైతన్య స్కూల్ దే టాప్ మార్క్ అని ఆమె తెలిపారు. ఇటీవల విడుదలైన జెఈఈ మెయిన్స్ ఫలితాలలో కూడా, ఆల్ ఇండియా ఓపెన్స్ కేటగరీలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు 100 లోపు 12 ర్యాంకులు, 1000 లోపు 77 ర్యాంకులు సాధించారని తెలిపారు. అలాగే 29వ తేదీన విడుదలైన తెలంగాణ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కూడా శ్రీ చైతన్య స్కూల్ స్టేట్ ఫస్ట్ మార్క్ 597 సాధించడంతో పాటు, 580 ఆ పైన సాచించిన విద్యార్థులు 829 మంది అని, సుమారు సగటు మార్కులు 532, మొత్త ఉత్తీర్ణత శాతం 99.7శాతం అని ఆమె తెలిపారు. ఇటీవల విడుదలైన సిబిఎస్ఈ, 10వ తరగతి ఫలితాలో, శ్రీచైతన్య స్కూల్కు చందిన ఇద్దరు విద్యార్థులు 499/500 మార్కులు సాధించారని, మెజారిటీ రాష్ట్రాల్లో టాప్ మార్కులతో పాటు, ఓవరాల్‌గా 100శాతం పాస్ సాధించామని ఆమె తెలిపారు.

## పదో తరగతి పరీక్షలు ఫెయిల్... విద్యార్థిని ఆత్మహత్య



**హిందూపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం మండలం కిరికెర పంచాయతీ కేంద్రానికి చెందిన హంసశ్రీ (15) గురువారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కిరికెర గ్రామానికి చెందిన శ్రీనివాసులు, అరుణ దంపతుల కుమార్తె ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలు రాసింది, గురువారం వెలువడిన పరీక్ష ఫలితాలలో హంసశ్రీ మూడు సబ్జెక్టులలో ఫెయిల్ అయింది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు గమనించి చూడగా అప్పటికే విగత జీవిగా పడి ఉంది. ఘటనపై హిందూపురం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ముఖ్యమంత్రికి కాలవ కృతజ్ఞతలు



**అనంతపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త బ్యూరో:** తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా మరోసారి అవకాశం కల్పించినందుకు ఆపార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం సాయంత్రం సచివాలయంలో సీఎంను కలిసిన ఆయన రాయలసీమలో ఎవరికీ దక్కని గుర్తింపు, గౌరవాలను పార్టీలో తనకు ఇస్తున్నారని, అందువల్ల జీవితకాలం పార్టీ కోసం కష్టపడి పనిచేస్తానని సిఎం.కు తెలిపారు. మొదట 2004లో పొలిట్ బ్యూరో సభ్యుడిగా ఎంపిక చేశారని, అప్పటి నుంచి నిరాటంకంగా ఆ పదవిలో కొనసాగిస్తున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు మరోసారి అవకాశం ఇవ్వడం పట్ల కాలవ ధన్యవాదాలు తెలిపారు. పార్టీకోసం మరింత కష్టపడతానని అధినేతతో చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలను రాయదుర్గం నియోజకవర్గంలో పదిరోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించామని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు సిఎం.కు వివరించారు. ఈనెల 11 నుంచి 20వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం హోమాలు, సాయంత్రం అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, బహిరంగ సభలు నిర్వహించామన్నారు. వీటిలో ఐదుగురు మంత్రులు, ఇద్దరు ఎంపీలతో పాటు 13మంది ఎమ్మెల్యేలు పాల్గొన్నారని వివరించారు. సదరు కార్యక్రమాల వివరాలతో రూపొందించిన ప్రత్యేక సంచికను చంద్రబాబుకు అందజేశారు.

## హత్య కేసు నిందితులకు జీవిత ఖైదు



**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** నేరస్థులకు శిక్ష పడేలా పటిష్టమైన సాక్ష్యాధారాలతో కేసులను ముందుకు తీసుకెళ్లడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం మరో ఘన విజయాన్ని సాధించింది. నెల్లూరు నగరంలోని చిన్నబజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఓ హత్య కేసులో ఇద్దరు నిందితులకు గురువారం జిల్లా ప్రధాన సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధిస్తూ సంచలన తీర్పు నిచ్చింది. వివరాల్లోకి వెళితే అక్టోబర్ 15, 2024న అర్ధరాత్రి సమయంలో ఎసి మార్కెట్ వద్ద ఉన్న కొబ్బరి కాయల దుకాణం దగ్గర వాకా అశోక్ (29) అనే యువకుడికి, నిందితులకు మధ్య చిన్నపాటి గొడవ జరిగింది. ఈ క్రమంలో నిందితులు కత్తితో దాడి చేయడంతో అశోక్ మృతి చెందాడు. ఈ ఘోరానికి పాల్పడిన గోని రాము, పసుపులేటి సందీప్ కుమార్‌లపై చిన్నబజార్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసును క్షుణ్ణంగా విచారించిన పిడిజె కోర్టు న్యాయమూర్తి జి. శ్రీనివాస్ నిందితులు ఇద్దరికీ జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి రూ. 25,000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. జరిమానా చెల్లించని యెడల అదనంగా మరో ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, ప్రవేశపెట్టిన గుడ్ ట్రయల్ మానిటరింగ్ సిస్టమ్ ఈ కేసులో కీలక పాత్ర పోషించింది. సాక్షులను సకాలంలో కోర్టుకు హాజరుపరచడం, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో నిరంతర సమన్వయం, పక్కా ఆధారాలను సమర్పించడం వల్లే నిందితులకు తక్కువ కాలంలోనే కఠిన శిక్ష పడిందని విశ్లేషకులు భావిస్తున్నారు. హత్య వంటి ఘోర నేరాలకు పాల్పడే వారిని చట్టం వదిలిపెట్టదని, కోర్టు మానిటరింగ్ సిస్టమ్ ద్వారా ప్రతి కేసును పర్యవేక్షిస్తూ, నిందితులకు శిక్షలు పడేలా చర్యలు కొనసాగిస్తామని ఎస్పీ పేర్కొన్నారు. నేరస్థులకు శిక్ష పడటంలో కీలకంగా వ్యవహరించిన పిపి అజయ్ ప్రేమ్ కుమార్, సిఐ కోటేశ్వరరావు, కోర్టు మానిటరింగ్ ఎస్ఐ సుమన్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు ఇతర సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడ్డ లైన్ మ్యాన్



**మనుబోలు (నెల్లూరు), ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** లంచం తీసుకుంటు ఏబిసికి పట్టుబడిన సంఘటన నెల్లూరు జిల్లా మనుబోలు మండలం కట్టువపల్లి సబ్‌స్టేషన్‌లో చోటుచేసుకుంది. నెల్లూరుకు చెందిన షేక్ సుకూరు అహ్మద్ అనే రైతు ఇటీవల మనుబోలు మండలం కొలనుకుదురు గ్రామానికి చెందిన వారి నుండి రొయ్యల గుంతలను కొని తన భార్య అయిన షేక్ నజీమా పేరు మీద రాయించుకున్నాడు. అక్కడ ఎలక్ట్రికల్ సర్వీసును షేక్ సుకుర్ అహ్మద్ తన బార్య అయిన నజీమా పేరు మీద ట్రాన్స్‌పర్ చేయించుకొనుటకు లక్ష రూపాయాలు లంచం తీసుకుంటున్న లైన్ మ్యాన్ మల్లె రమేషను నెల్లూరు ఏసిబి అధికారులు డిఎస్‌పి రామకృష్ణుడు ఇనస్పెక్టర్ వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్ మరియు సిబ్బంది రైడ్ చేసి నిందితుడ్ని అరెస్టు చేసి లక్ష రూపాయలు స్వాధీనం చేసుకొని విచారిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా డబ్బులు అడిగితే తమకు సమాచారం అందించాలని కోరారు.

## అణుతయారీ నిలిపివేయాల్సిందే

**ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక**



**వాషింగ్టన్, ఏప్రిల్ 30:** ఇరాన్‌తో అణు ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వైఖరిని మరింత కఠినతరం చేశారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని పూర్తిగా వదిలిపెడితే తప్ప ఎలాంటి ఒప్పందమూ ఉండ బోదని స్పష్టం చేశారు. అప్పటి వరకు చర్చల ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇరాన్‌పై ప్రస్తుతం కొనసా గుతున్న అమెరికా నావికా దిగ్బంధనాన్ని ఆయన జీని యస్, 100 శాతం ఫూల్‌ప్రూఫ్ అని అభివర్ణించారు. అమెరికా నౌకాదళం సత్తాకు ఇది నిదర్శ నమని అన్నారు. ఈ దిగ్బం ధనం బాంబు దాడుల కన్నా ప్రభావవంతమైనది. వారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు అని ఆక్సియోస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇరాన్‌తో చర్చలు ప్రస్తుతం నేరుగా కాకుండా టెలిఫోనిక్‌గా జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ ప్రతిష్టంభనపై ఆయన ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. మరోవైపు, అమెరికా వైఖరిపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. దిగ్బంధనాన్ని కొనసాగిస్తే అపూర్వమైన సైనిక చర్య తప్పదని హెచ్చరించింది. దౌత్యానికి అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఇప్పటివరకు సంయమనం పాటిస్తున్నామని పేర్కొంది. ఈ ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ ముడిచమురు ధర బ్యారెల్‌కు 120 డాలర్ల పైకి చేరింది. అమెరికాలో గ్యాస్ ధరలు నాలుగేళ్ల గరిష్ఠానికి చేరుకున్నాయి.

## నేడు నడుమూరులో కేంద్ర మంత్రి పల్లె నిద్ర



**శ్రీకాకుళం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కోల్ ఇండియా సంస్థ సి.ఎస్.ఆర్ నిధులతో చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం మత్స్యసాగర మాలను రేపు ఇచ్ఛాపురం నియోజకవర్గం సోంపేట మండలం ఎర్రముక్కాం గ్రామంలో ప్రారంభించనున్నారు. మొత్తంగా జిల్లాలో ఇప్పటికే 1594 లైట్లను ఏర్పాటు చెయ్యగా రెండవ విడత కూడా ప్రస్తుతం లైట్ల అమరిక ప్రక్రియ జరుగుతోంది. మొదటి విడత దిగ్విజయంగా పూర్తైన నేపథ్యంలో శుక్రవారం నాడు రామ్మోహన్ నాయుడు ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్‌తో కలసి ప్రారంభించనున్నారు. అనంతరం స్థానిక మత్స్యకార గ్రామాల్లో పర్యటించనున్న కేంద్ర మంత్రి ఈ రెండేళ్ళ కాలంలో కూటమి సర్కారు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్థానికులకు వివరించనున్నారు. అనంతరం ఎకువూరు, నడుమూరు గ్రామాల్లో పలు కార్యక్రమాల్లో పాల్గొని.. నడుమూరు గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా అక్కడే నిదురించనున్నారు. కేంద్ర మంత్రి చేపట్టనున్న ఈ కార్యక్రమం కోసం ఇప్పటికే ఏర్పాట్లను అధికార యంత్రాంగం పూర్తి చేశారు.

## ' అమ్మ దర్శనానికి వెళ్లి వస్తూ.. ఐదుగురు సజీవదహనం

**కదులుతున్న కారులో మంటలు - రాజస్థాన్‌లో ఘోర ప్రమాదం - మృతుల్లో ముగ్గురు మహిళలు, ఓ మైనర్ బాలిక**



**అల్వార్, ఏప్రిల్ 30:** ఢిల్లీముంబై ఎక్స్‌ప్రెస్‌వేపై ప్రమాదం జరిగింది. కదులుతున్న కారులో మంటలు వ్యాపించి ఆ కారులో ప్రయాణిస్తున్న అయిదుగురు సజీవదహనమయ్యారు. రాజస్థాన్‌లోని అల్వార్ జిల్లాలోని మోజ్‌పూర్ వద్ద ఈ ఘటన జరిగినట్లు పోలీసులు చెప్పారు. కారులో ఉన్న ప్రయాణికులు వైష్ణవీదేవి ఆలయాన్ని సందర్శించి తిరిగి వస్తున్నారు. అదనపు ఎస్పీ ప్రియాంకా రఘువంశీ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన ప్రాంతానికి అగ్నిమాపక సిబ్బందిని పంపామన్నారు. 15 నిమిషాల్లోనే మంటల్ని అదుపులోకి తెచ్చినట్లు చెప్పారు. కానీ అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైందన్నారు. మృతిచెందిన వారిలో ముగ్గురు మహిళలు, ఓ మైనర్ బాలిక, మరొకరు ఉన్నట్లు గుర్తించారు. మధ్యప్రదేశ్‌లోని షియోపూర్ జిల్లాకు చెందిన నివాసితులగా వారిని అనుమానిస్తున్నారు. బహుశా షార్ట్ సర్క్యూట్ వల్ల కారులో మంటలు వ్యాపించి ఉంటాయని డిప్యూటీ ఎస్పీ కైలాశ్ జిం దాల్ తెలిపారు. సీఎన్‌జీ వాహనం కావడం వల్ల షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినట్లు అనుమానిస్తున్నామన్నారు. చాలా వేగంగా కారులో మంటలు వ్యాపించాయని, ప్రయాణికులకు తప్పించుకునే సమయం కూడా దొరకలేదన్నారు. వాహనం నుంచి కేవలం కళేబరాలను వెలికితీసినట్లు చెప్పారు. వారిని గుర్తుపట్టేందుకు డీఎన్ఏ పరీక్షలు చేపట్టనున్నారు. కారు డ్రైవర్ వినోద్ కుమార్ వాహనం నుంచి బయటకు దూకాడు. కానీ అతని శరీరం 80 శాతం కాలింది. ఈ ఘటనపై మరింత దర్యాప్తు చేపట్టనున్నారు.

## నేటి నుండి ఉచితంగా ఉర్దూ శిక్షణా తరగతులు

**విజయవాడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** ఉర్దుభాష అభివృద్ధి కోసం నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఉర్దుశిక్షణా తరగుతులను ఉర్దుఆకాడమి చేపట్టింది. మే 1వ తేదీ నుండి 23వ తేదీ వరకు 23రోజులపాటు జరిగే ఈశిక్షణా కార్యక్రమంలో ఉర్దుభాషను నేర్పించనున్నారు. ఈమేరకు గురువారం ఉర్దుఆకాడమీ కార్యాలయంలో ఛైర్మన్ ఫారూఖ్ షుబ్లీ అధ్యక్షత జరిగిన లిటరరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉర్దు శిక్షణా తరగతుల గురించి షుబ్లీ వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం లిటరరీ కమిటీ సహకారంతో రూపొందించిన ఆవో ఉర్దు సీఖే అనే పుస్తకాన్ని రాష్ట్ర మైనార్టీశాఖ మంత్రి ఎన్.యం.డి ఫరూఖ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మైనార్టీల సంక్షేమశాఖ సలహాదారు అహ్మద్ షరీఫ్, ఉర్దు అకాడమీ డైరెక్టర్ షేక్ మొహమద్ గౌస్‌పీర్, లిటరరీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పవన్ ఖేరా ముందస్తు బెయిల్‌పై సుప్రీం తీర్పు రిజర్వ్

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** అస్సాం సిఎం హిమంత బిశ్వ శర్మ సతీమణి రిణికి భుయాన్‌పై వ్యాఖ్యలు చేసినందుకు అస్సాంలో న మోదైన పోలీసు కేసుల్లో నిందితుడుగా వున్న కాంగ్రెస్ అధికార ప్రతనిధి పవన్ ఖేరా ముందస్తు బెయిల్‌పై సుప్రీం కోర్టు గురువారం తీర్పు రిజర్వ్ చేసింది. ఇదే అంశంపై ఇంతకు ముందు తెలంగాణ హైకోర్టు పవన్ ఖేరాకు ముందస్తు బెయిల్ ఇవ్వగా దీనిని సుప్రీం కోర్టు డిస్మిస్ చేసి అస్సాంలో కేసు నమోదైనందున ఆ రాష్ట్రంలో బెయిల్ పొందాలని ఆదేశించడం తెలిసిందే. దీనిపై ఖేరా తరపున దాఖలైన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను అస్సాం హైకోర్టు కొట్టివేయగా దీనిని ఖేరా తరపు న్యాయవాదులు సుప్రీం కోర్టులో సవాల్ చేశారు. దీనిపై గురువారం సుప్రీం కోర్టులో వాదనలు కొనసాగాయి.

